సదా స్వయం పట్ల శుభచింతకులకి, సదా స్వపరివర్తన కార్యంలో ముందు నేను అనే పాఠంలో నెంబర్‌వన్ వచ్చేవారికి, సదా సంకల్పం, మాట మరియు సంపర్కంలో సర్వుల పట్ల బేహద్ స్మృతి స్వరూపులకి, సదా స్వచ్ఛత మరియు సావధానంలో ఉండేవారికి, పవిత్ర పూజ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## యువకులకు అవ్యక్త బాప్‌దాదా యొక్క సందేశం ...... 11-5-83

సదా దయాహృదయులు, దయాసాగరుడు అయిన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా హంసాసనాధికారి పవిత్ర హంసల యొక్క సభను చూస్తున్నారు. ప్రతీ ఒక్క శ్రేష్టాత్మ పవిత్ర హంస అంటే సదా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే సంలగ్నతతో నిమగ్నమయ్యే ఆత్మలు. ఈ స్థితియే హంసాసనం. ఇటువంటి పవిత్రహంసలను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ పవిత్రహంస. జ్ఞానీ యోగీ ఆత్మ. విశ్వకళ్యాణకారి. ప్రతీ ఒక్కరి హృదయంలోనూ మనోభిరాముడైన బాబా యొక్క స్మృతి నిండి ఉంది. ప్రతీ ఒక్కరూ తమ వర్తమానం మరియు భవిష్యత్తు తయారు చేసుకోవటంలో సంలగ్నతతో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఇటువంటి శ్రేష్ట సంఘటనను కల్పమంతటిలో సంగమయుగంలో తప్ప మరెప్పుడూ చూడలేరు. ఒకే పరివారం, ఒకే సంలగ్నత, ఒకే లక్ష్యం ఇలా మరలా ఎప్పుడైనా చూస్తారా? బాప్‌దాదాకి కూడా పిల్లలంటే గారం. ఇంత పెద్ద పరివారం లేదా సంఘటన మరియు ప్రతీ ఒక్కరూ శ్రేష్ట తండ్రికి పిల్లలు అందువలన తండ్రి యొక్క వారసత్వానికి అధికారులు. అలా ఇంత మంది అధికారి పిల్లలను చూసి బాబాకి కూడా సంతోషమనిపిస్తుంది. ఈ ఒక్కొక్కరూ కులదీపకులు. విశ్వపరివర్తనకు నిమిత్త ఆత్మలు. ప్రతీ ఒక్కరి మెరిసే సితార విశ్వానికి వెలుగు. ప్రతీ ఒక్కరిలో భాగ్యం యొక్క అవినాశీ రేఖ మస్తకంలో కనిపిస్తుంది. ఇటువంటి శ్రేష్ట సంఘటన విశ్వంలో ఒకే మతం, ఒకే రాజ్యం, ఒకే ధర్మం స్థాపన చేసే దృఢ సంకల్పధారులు. బాప్‌దాదా యువకులను చూస్తున్నారు. కుమారులు అయినా, కుమారీలు అయినా కానీ ప్రతి ఒక్కరి మనస్సులో ఇవే ఉత్సాహ ఉల్లాసాలున్నాయి - మేము విశ్వానికి లేదా దేశానికి, సుఖశాంతుల కోసం భ్రమిసున్న ఆత్మలకు అంటే మన అన్నయ్యలకు, అక్కయ్యలకు సుఖం, శాంతి యొక్క అధికారం తప్పక ఇస్తాం అని. మా విశ్వాన్ని తిరిగి సుఖశాంతిమయ సంసారంగా తయారుచేస్తాం అని. ఇదే ధృడ సంకల్పం ఉంది కదా? ఇంత పెద్ద సంఘటన చేయలేరా? శ్రేష్టాత్మలు, పవిత్రాత్మలు అంటే పవిత్రతాశక్తి మరియు మాస్టర్ సర్వశక్తివంతులు. అందువలన సర్వ శక్తులూ వెంట ఉన్నాయి. సంఘటనాశక్తి, శాంతిశక్తి, ఒకే మతం యొక్క శక్తి, ధృడ సంకల్పం యొక్క శక్తి ఉన్నాయి మరియు త్రికాలదర్శులు. అందువలన మేము అనేక సార్లు విశ్వ పరివర్తన చేసాం అని తెలుసు. అందువలన కల్పకల్పానికి విజయీలు కనుక ఇప్పుడు కూడా విశ్వపరివర్తనా కార్యంలో విజయం నిశ్చితం అయిపోయి ఉంది. అవుతుందా, అవ్వదా అనే ప్రశ్నయే లేదు. నిశ్చయబుద్ధి విజయీ అని అనుభవం చేసుకుంటున్నారు కదా - సుఖ సంసారం ఇప్పుడు రానున్నదని. విశ్వయజమానులకి విశ్వరాజ్యం నిశ్చింతగా లభిస్తుంది. యువకులు ఏమి చేస్తారు? మీ దేశం యొక్క లేదా విశ్వం యొక్క రాజ్యాధికారులకు


Created by Universal Document Converter

శుభవార్త వినిపించండి. ఏ విషయం కోసం అయితే మీరు కలలుకంటున్నారో ఇలా అవ్వాలి, అలా అవ్వాలని. ఆ కోరిక మేము పూర్తి చేసి చూపిస్తాం అని. దేశం యొక్క ఒక్క కరువు కాదు కానీ డబల్ కరువులను తొలగించి చూపిస్తాం అని. ఎందుకంటే కరువుకి ఆధారం - చరిత్ర. ఎప్పుడైతే చరిత్ర యొక్క కరువు లేదా చరిత్ర యొక్క దు:ఖ అశాంతుల బీదరికం పోతాయి. అప్పుడే సర్వాత్మలూ, ధనవంతులుగానే కాదు, రాజ్యాధికారిగా అవుతారు. ఈ శుభ ఆశలే విశ్వానికి నిమిత్తం అయిన నిమిత్తాత్మలం పూర్తి చేసి చూపిస్తాం అని. మా దేశాన్ని శ్రేష్టంగా చేసి చూపిస్తాం, ఎంత సంపన్నంగా చేస్తాం అంటే ఏదీ అప్రాప్తి ఉండదు. అప్రాప్తి కారణంగా వచ్చే ఏ సమస్యలూ ఉండవు. ఇదే దృఢ సంకల్పం అందరికీ వినిపించటం కాదు. కానీ పరివర్తనకు ఉదాహరణ అయ్యి వినిపించండి. ఎందుకంటే అన్ని వైపుల నుండి విశ్వాసం ఇచ్చే మాటలు అందరూ చాలా విన్నారు. ఎంతగా విన్నారంటే అవి అన్నీ విని విశ్వాసమే పోయింది. ఇలా చెప్పేవారిని చాలా చాలా మందిని చూసి చూసి సత్యాన్ని కూడా మోసంగా భావిస్తున్నారు. అందువలన కేవలం నోటితో చెప్పటం కాదు. మీ జీవితం యొక్క శ్రేష్టత ద్వారా చెప్పాలి. ఒక్కొక్కరు పవిత్ర హంసలుగా, పవిత్రత యొక్క మెరుపు నడవడిక ద్వారా కనిపించాలి. మీ అందరి శ్రేష్ట స్మృతి యొక్క సమర్ధ నిరాశ ఆత్మలలో ఆశ యొక్క సమర్ధత ఉత్పన్నం చేయాలి. అర్ధమైందా యువకులు ఏమి చేయాలో? ఈరోజుల్లో అధికారులు యువకులు యొక్క వినాశకారి పనుల కారణంగా భయపడుతున్నారు. కానీ మీరందరూ విశ్వకళ్యాణకారులు అని వారికి రుజువు చేసి చూపించండి. ఈ దేశం యొక్క యువకుల అయిన మేము భారతదేశాన్ని విశ్వంలో సర్వశ్రేష్ట స్వర్గంగా తయారుచేసి విశ్వానికి చూపిస్తాం. భారతదేశమే ప్రాచీనమైనది. అవినాశీ సర్వసంపన్న సర్వశ్రేష్ట దేశం అని. భారతదేశం విశ్వానికి ఆధ్యాత్మిక ప్రకాశాన్ని ఇచ్చే లైట్‌హౌస్, ఎందుకంటే ఈ శ్రేష్టకర్తవ్యాన్ని చేయించేవారు ఎవరు? వారిని గుర్తించాలి. అప్పుడు ఏ ప్రశ్న వచ్చే విషయం ఉండదు. మీ జీవితంలో కర్తవ్యంతో బాబా యొక్క పరిచయం ఇవ్వండి. అంత ధైర్యం ఉంది కదా? కుమారీలు ఏమని భావిస్తున్నారు? దుర్గకి పూజ జరుగుతుంది కదా! మిమ్మల్ని మీరు అంత భాగ్యవంతులుగా భావిస్తున్నారా? ఇక్కడ ఎంతమంది దుర్గలు ఉన్నారు? ఒక్కొక్క శివశక్తి అద్భుతం చేసి చూపించేవారే కదా! ఆ శక్తులనే ఇంటింట్లో పూజ చేస్తున్నారు. ఎంత ఫలాలు వేశారంటే దానికి ఫలితంగా వారికి భక్తి యొక్క ఫలం ఇవ్వాలి కదా! భక్తులపై దయ రావటం లేదా? పాండవులకు కూడా పూజ జరుగుతుంది. ఈరోజుల్లో మహావీర్ హనుమంతుడికి చాలా పూజ జరుగుతుంది. రెండవది విఘ్న వినాశకుడు అయిన వినాయకుడికి పూజ జరుగుతుంది. అందరూ శక్తి యొక్క కోరికతోనే భక్తి చేస్తున్నారు. ఇటువంటి భక్తి ఆత్మలకు సర్వశక్తుల యొక్క ఫలం ఇవ్వండి. సదాకాలికంగా విఘ్నాలను దాటే సహజమార్గం చెప్పండి. అందరినీ పిలుపుల నుండి విడిపించి ప్రాప్తి స్వరూపులుగా తయారు చేయండి. ఇలాంటి సేవ యువకులు చేసి చూపించాలి అర్ధమైందా? మంచిది. సదా స్వయం యొక్క శ్రేష్ట జీవితం ద్వారా అనేకుల జీవితాన్ని తయారుచేసి వారికి సర్వభారతవాసీయుల యొక్క శ్రేష్ట జీవితం ద్వారా అనేకుల జీవితాన్ని తయారుచేసేవారికి, సర్వ భారతవాసీయుల యొక్క శ్రేష్ట సుఖ సంసారం యొక్క శుభకామన పూర్తి చేసేవారికి, ఇంటింటిలో శ్రేష్ట చరిత్ర యొక్క దీపాన్ని వెలిగించేవారికి, సదా అప్రాప్తి ఆత్మలకు ప్రాప్తి చేయించేవారికి, ఈవిధమైన ధృడసంకల్పధారులకు, విజయం నిశ్చితం అయిపోయిన శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter